# మహా పత్రిక

## ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

2-10-2025






మహా పత్రిక పాఠకులకు, అభిమా నులకు , శ్రేయోభిలాషులకు, ప్రకటన కర్తలకు దసరా శుభాకాంక్షలు. గురువారం ఆఫీసుకు సెలవు. పునర్దర్శనం శనివారం

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలి

- రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలి
- 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి
- కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి
- పని సంస్కృతి మెరుగు పరిచేందుకు అందరూ కృషి చేయాలి
- ఏరియా జీఎంలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం




## స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి, గుండాల మండల కేంద్రలలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని. మీ కృషి వల్లే పినపాక నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతోందన్నారు.








# మణుగూరు ఓసి విస్తరణలో మళ్లీ గ్రామసభ తప్పనిసరి?

## సింగరేణి విస్తరణ పనులపై కొత్త సందిగ్ధం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో సింగరేణి విస్తరణ పనులపై మరోసారి వివాదం చెలరేగింది. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పరిధిలోని మణుగూరు ఉపరితల గని విస్తరణకు గాను దాదాపు 850 ఎకరాల భూమి సేకరణ జరుగుతుండగా, ఇప్పటికే గ్రామసభలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల కొందరు స్థానికులు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించి అభ్యంతరాలు తెలపడంతో పరిస్థితి కొత్త మలుపు తిరిగిందనే సమాచారం ప్రచారంలోకి వచ్చింది.

కమిషన్ మళ్లీ గ్రామసభ నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్న సమాచారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. దీంతో మణుగూరు ఏరియాలో గందరగోళ వాతావరణం నెలకొంది. భూసేకరణ కోసం సింగరేణి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం వరకు వినిపించేలా హంగు ఆర్భాటాలతో గ్రామసభలు నిర్వహించిన విషయం స్థానికులకు గుర్తుంది.



## సీపీఐ అన్ని సీట్లలో పోటీ

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండల పరిధిలోని అన్ని ఎంపీ టీసీ, పంచాయతీ వార్డులు, సర్పంచ్ స్థానాలలో సీపీఐ అభ్యర్థులను పోటీలో నిలబెడతామని రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.




## సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు.




## పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులలో లేకుండా చూడాలని జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.రవిబాబు ఆదేశించారు. మండలం లోని కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం లో ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు.



# కోతుల బెడద

## ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ

- భయందోళనలో ప్రజలు
- కోతుల నియంత్రణలో అధికారుల విఫలం



**అశ్వాపురం.మహా:**అశ్వాపురం మండలం లో నేల్లిపాకబంజర ,మొండికుంట , మల్లెలమడుగు , రామ చంద్రాపురం గ్రామాలలో కోతుల బెడద రోజురోజుకు పెరుగుతోంది. కోతులు గుంపులుగుంపులుగా బయలుదేరి కాలనీలపై విరుచుకుపడుతున్నాయి. ఇళ్లు, దుకాణాలలో తినుబండరాలు, వస్తువులను ఎత్తుకెళ్లడంతో పాటు పండ్లచెట్లను ధ్వంసం చేస్తున్నాయి. ప్రజలపై దాడులకు దిగుతూ గాయపరుస్తున్నాయి. కోతుల భయంతో ప్రజలు ఆందోళన చెందు తున్నారు. కోతుల నియంత్రణ కోసం అధికారులు చర్యలు చేపట్టాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

### ఇళ్లలోకి చొరబడి వస్తువుల అపహరణ..

అడవిలో జీవించాల్సిన కోతులు ఊర్లమీద పడుతున్నాయి. అటవీ ప్రాంతాలు రోజురోజుకు తగ్గి పోవడం వాటికి అడవిలో ఆహారం లభించక గ్రామాల్లోకి చొచ్చుకు వస్తున్నాయి. గుంపులుగుంపులుగా కాలనీల్లో సంచరిస్తూ వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లలో తయారు చేసుకున్న భోజనలతోపాటు పప్పు దినుసులు పట్టుకెలుతున్నాయి. కిరణాషాపులు, పండ్ల దుకాణదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షాపులోని వస్తువులకు రక్షణగా జాలీలను ఏర్పాటు చేసుకుంటున్నారు. కోతుల బెడతతో ఇల్లు ధ్వంసం అవుతున్నాయి. అరుబయట ఎండబెట్టిన పప్పు దినుసులు ఇతర ఆహర పదర్థాలను వదలటంలేదు. ఇళ్లలో ఉన్న, జామ, బొప్పాయి ఇతర పండ్ల చెట్లు, కూరగాయాల చెట్లను సైతం వదలకుండ ధ్వంసం చేస్తున్నాయి.

### భయందోళనలో ప్రజలు..

కోతుల బెడద రోజురోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయందోళనలకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో అవి ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. కొన్ని సందర్భాలలో కోతి కాటుకు గురై ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. మిద్దెల మీద గుంపులుగుంపులుగా ఒకచోట చేరి వచ్చిపోయే వారిపై పైపైకి వచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. కోతుల బెడద తీవ్రం కావడంతో కొంతమంది టపాసులు, పెద్ద శబ్ధాలు చేసి వాటిని తరిమి వేస్తున్నారు.

### నియంత్రణ కోసం చర్యలు చేపట్టాలి..

మండలం లో కోతుల నియంత్రణ కోసం అధికారులు తగిన చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కోతులను బందించి పట్టణం నుంచి అటవీప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. కోతుల వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవల్సివస్తుందని వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల బారినుంచి రక్షణ కల్పించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి కోతుల బెడద నుంచి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.

### కోతులతో ఇబ్బందులు పడుతున్నాం..

**కోతి తీవ్రంగా కరిచింది వాక్సిన్స్ వేయించుకుంటున్న . కోతులతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందరవందరగా పడేసి వీరంగం సృష్టిస్తున్నాయి. పప్పుదినుసులు, ఆహార పదర్థాలు, కూరగాయాలు ఎత్తుకెళుతున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే దాడులకు దిగుతున్నాయి.**

**- లక్ష్మి , మొండికుంట**

### అధికారులు చర్యలు తీసుకోవాలి

**కోతుల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కోతుల బెడద రోజురోజుకు తీవ్రమవు తోంది. కోతులు దాడులకు పాల్పడుతున్నాయి. వెంటనే వాటిని అటవీప్రాంతంలో వదిలిపెట్టే చర్యలు చేపట్టాలి.**

**- శ్రీను, మొండికుంట**

# భద్రాద్రి జడ్పీ పీఠం రేసులో పోతిరెడ్డి



**బూర్గంపహాడ్ మహా :** ?భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ (జడ్పీ) చైర్మన్ స్థానం జనరల్ కేటగిరీకి కేటాయించడం జిల్లా రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు తెరలేపింది. ఈ ప్రతిష్టాత్మక పదవిని దక్కించుకోవాలని పలువురు కాంగ్రెస్ ఆశావాహులు పోటీ పడుతుండగా, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, వీర విధేయుడిగా పేరున్న బూర్గంపహాడ్ సొసైటీ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డి(16 సంవత్సరాలగా ఆయన వెంటే )ప్రధానంగా రేసులో నిలవనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### పోతిరెడ్డి బలం, నేపథ్యం

పోతిరెడ్డి వెంకటేశ్వరెడ్డికి గల ప్రత్యేక గుర్తింపు, బలం ఆయన్ని ఈ రేసులో ముఖ్య అభ్యర్థిగా నిలబెడుతున్నాయి

### పొంగులేటి వీర విధేయుడు

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మొదటి నుండి ప్రధాన అనుచరుడిగా ఉంటూ, గత బీఆర్ఎస్ (టిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు, నిర్బంధాలను ఎదుర్కొని కూడా తన నాయకుడి కోసం అవిశ్రాంతంగా శ్రమించిన చరిత్ర ఆయనకు ఉంది.

### ఎన్నికల్లో క్రియాశీల పాత్ర

ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గారి విజయం కోసం తన వంతు కృషి చేశారు. అంతేకాక, మణుగూరు సింగరేణి కార్మిక సంఘం ఎన్నికల ఇంచార్జీగా వ్యవహరించి విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించారు. ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన కీలకంగా పనిచేశారు.

### బహుజన నాయకుడిగా గుర్తింపు..

పినపాక నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి అంకితభావంతో పాటుపడుతున్న నాయకుడిగా పోతిరెడ్డికి పేరుంది.

### జడ్పీ చైర్మన్ పదవి ఆశావహులు

**జడ్పీ చైర్మన్ స్థానం జనరల్ కేటగిరీకి రిజర్వ్ కావడంతో, జిల్లాలోని 22 జడ్పీటీసీ స్థానాల్లో జనరల్ కేటగిరీకి రిజర్వ్ అయిన నాలుగు స్థానాల్లో (ఆళ్లపల్లి, దుమ్ముగూడెం, గుండాల, టేకులపల్లి) ఏదో ఒక స్థానాన్ని పోతిరెడ్డికి కేటాయించి, ఆపై చైర్మన్ పీఠాన్ని ఆయనకు కట్టబెట్టాలని పొంగులేటి అభిమానులు, పోతిరెడ్డి అనుచరులు గట్టిగా కోరుతున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అత్యంత విశ్వసనీయుడిగా ఉండడం, పార్టీకి ఆయన చేసిన సేవలు, కింది స్థాయి నుండి ప్రజల్లో ఆయనకు ఉన్న మద్దతు వంటి అంశాలు ఈ పదవి దక్కించుకోవడంలో పోతిరెడ్డికి సానుకూలంగా మారే అవకాశం ఉంది. ముగింపులో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయాల్లో జడ్పీ చైర్మన్ పీఠం ఒక కీలక అంశంగా మారింది. జనరల్ కేటగిరీకి రిజర్వ్ కావడం, అందునా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కీలక పాత్ర పోషిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు బరిలో నిలవనుండడం ఈ రేసును మరింత రసవత్తరంగా మార్చింది.**

# ఆధ్యాత్మిక సేవాసమితి ఆధ్వర్యంలో పూజలు





**బూర్గంపహాడ్ మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఇరవైండి రోడ్లో ఆధ్యాత్మిక సేవాసమితి వారి ఆధ్వర్యంలో దసరా దేవి శరన్నవరాత్రి మహొత్సవంలో భాగంగా ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద ప్రతిరోజు అమ్మవారు వివిధ అవతారములలో భక్తులకు దర్శనమిస్తున్నారు భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు శరన్నవరాత్రి మహొత్సవంలో భాగంగా తొమ్మిది రోజులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక సేవా సమితి వారు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆధ్యాత్మిక సేవా సమితి వారు మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా దేవి శరన్నవరాత్రి మహొత్సవ సందర్భంగా అమ్మవారి మండపం ఏర్పాటు చేయడం జరుగుతుందన ఇక్కడ అమ్మవారిని ప్రత్యేకంగా విజయవాడ నుండి తెప్పించిన 20వేల గాజులతో అమ్మవారిని అలంకరించడం జరుగుతుందని ఈ గాజులను దేవి శరన్నవరాత్రులు ముగిసిన అనంతరం అమ్మవారి నిమజ్జనం పూర్తయిన తరువాత గ్రామంలోని మహిళలందరికీ ఈ గాజులను ప్రసాదంగా పంచడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా దేవి శరన్నవరాత్రి మహొత్సవాలు భాగంగా తొమ్మిది రోజులు కూడా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి పూజా కార్యక్రమాలకు మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా సమితి సభ్యులు భక్తులు మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దుర్గాదేవికి ప్రత్యేక పూజలు



**నేలకొండపల్లి, మహా:** మండలం లోని వివిధ గ్రామాలలో దుర్గాదేవి కి ప్రత్యేక పూజలు చేశారు. మండలం లోని అమ్మగూడెం లో అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అన్నదానానికి అడపాల రామారావు దంపతులు రూ.25,016 నగదు ను అందించారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని..పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ హొమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వాసంశెట్టి జమునారాణి, వెంకటేశ్వర్లు, బ్రహ్మం, వేణు, శ్రీను, జయమ్మ, వసంత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ



**నేలకొండపల్లి, మహా:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ చేస్తుంది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో కర్నాటి కృష్ణయ్య భవనంలో బుధవారం సిపిఐ మండల కార్యవర్గ సమావేశం పాలపాటి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... స్థానిక సంస్థ ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో ముందుకు సాగాలని తద్వారా పార్టీ బలోపేతానికి బలమైన ప్రయత్నాలు చేయాలని తెలిపారు. ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో సాధ్యమైన ఎక్కువ స్థానాలలో పోటీ చేసి పార్టీ యొక్క విస్తరణలో భాగంగా ప్రతిష్టాత్మకంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గతంలో గెలిచిన స్థానంతో పాటు వీలైన స్థానాల్లో పోటీ చేయాలని సూచించారు.జడ్పిటిసి కైనా పోటీ చేయాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలతో సత్సంబంధాలు ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే వారిని ఎంపీటీసీ, సర్పంచ్, ఎన్నికల్లో వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని తెలిపారు. తెలివి ఉన్న యువకులు, సమస్యలు పరిష్కరించి ప్రజా ప్రతినిధుల, అధికారులను ఒప్పించి నిధులు తెచ్చే యువతను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు సజువుగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీకి రావాల్సిన నిధులను విడుదల చేయించుకుంటేనే గ్రామాల అభివృద్ధి అవుతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు . సిపిఐ పోటీ చేసే ఎంపిటిసి స్థానాలు భైరవునిపల్లి, నాచేపల్లి, మంగాపురం తండా, నేలకొండపల్లి మూడు స్థానాల్లో పోటీలో ఉంటుంది అని తెలిపారు. అదేవిధంగా సర్పంచ్ స్థానాలు భైరవునిపల్లి, అజయ్ తండా, సదాశివపురం, కొత్త కొత్తూరు, ముఠాపురం, మంగాపురం తండా, నేలకొండపల్లి స్థానాలలో పోటీ చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మల్లెబోయిన ఉపేందర్, మాలోతు అయోధ్య, కార్యవర్గ సభ్యులు రాయల మాధవ్, కాశబోయిన అయోధ్య పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**నేలకొండపల్లి, మహా:** పోలింగ్ కేంద్రాలలో ఇబ్బందులలో లేకుండా చూడాలని జడ్పీటీసీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కె.రవిబాబు ఆదేశించారు. మండలం లోని కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం లో ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. అదే విధంగా కొత్తకొత్తూరు లోని ప్రవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మెటిరియల్ డ్రిస్టిబ్యూషన్ కేంద్రం ను పరిశీలించారు. పోలింగ్ బాక్సు, ఇతరత్రా మెటిరియల్ పంపిణీ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పోలింగ్ కేంద్రాలలో అన్ని



సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకు తగిన సిబ్బందికి శిక్షణ ఇచ్చి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేసే వారి పట్ల చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కోడ్ ను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలలో ఓటమి తప్పదు



**నేలకొండపల్లి, అక్టోబర్ 1 మహా :** కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి తప్పదని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన బూత్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు...కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయటం లో విఫలమైయ్యారని పేర్కొన్నారు. మండలం లోని 18 ఎంపీటీసీ లు, జడ్పీటీసీ స్థానాలలో బీజేపీ అభ్యర్థులు బరిలో నిలుస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల కు కేంద్రం నిధులు అందిస్తుందని ప్రజలకు వివరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో మన్నె కృష్ణారావు, షర్ఫుద్దీన్, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, మోహినుద్దీన్, సూరేపల్లి జ్ఞానరత్నం. కందరబోయిన వెంకటరమణ, కాళంగి వెంకటేశ్వర్లు, ఇస్లావత్ నాగేశ్వరరావు, కొండలు: వీరబాబురాధాకృష్ణ, హర్షవర్ధన్, కళ్యాణం నాగేశ్వరరావు, శేషగిరి, శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.,

# ప్రాణ సంకటంగా మణుగూరు ప్రధాన రహదారి

## రహదారి ఆద్యాంతం గోతులతో చిద్రం..

**జరగబోయే స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులకు పరీక్ష..**

**తాత్కాలిక పరిష్కారం వద్దు.. శాశ్వత పరిష్కారం కావాలంటున్న ప్రజలు**





**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రధాన రహదారి ప్రజల ప్రాణాలతో పరిహాసాలాడుతోంది. పట్టణంలోకి అడుగుపెట్టగానే అశోక్‌నగర్ ప్రాంతంలో మొదలైన రహదారిపై గోతుల పరంపర.. టిడిపి సెంటర్ పెట్రోల్ బంక్ ఏరియా, సినిమా హాల్ సెంటర్, సురక్ష బస్టాండ్ సి ఎస్ పీ కాటా వరకు ఇలా ఎక్కడపడితే అక్కడ రహదారిపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఎక్కడ చూసినా గోతులు, లోపభూయిష్ట నిర్మాణంతో ఎత్తు, పల్లాలతో నిర్మించిన రహదారిపై చినుకు పడితే వరద నీరు చెరువులను తలపించేలా నిలిచి లోతట్టు ప్రాంతాలను తలపించే విధంగా తయారవడం ప్రజలను మరిన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది. గోతులతో వాహనాలు ఎక్కడ దెబ్బతింటాయోనని వాటిని తప్పించబోయి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. రహదారిపై నిలిచిన వరదనీటి గుండా భారీ వాహనాలు వెళ్లిన సమయంలో పాదచారులపై స్థానికులపై వరద నీరు చిమ్మి పలు ఇబ్బందుల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ పడిపోతుండగా, లారీలు, కార్లు డివైడర్లను ఢీకొని దెబ్బతినడం సాధారణమైంది. అధికారులు ఎప్పటికప్పుడు తూతూ మంత్రంగా కోతులు పూడ్చే పనులు చేసినా సమస్య మాత్రం అలాగే కొనసాగుతోంది.

### ఎన్నికల్లో స్థానిక అభ్యర్థులకు పరీక్ష

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో పలు పదవులను ఆశించిన అభ్యర్థుల హడావుడి మొదలవుతుండటంతో ప్రజల నుంచి ఒక్కటే డిమాండ్ వినిపిస్తోంది. మాకు కావలసింది హామీలు కాదుశౌ% గోతుల్లేని సురక్షిత ప్రధాన రహదారి అనే డిమాండ్ విస్తృతంగా వినిపిస్తోంది. స్థానికంగా ఆర్ అండ్ బి అధికారులు అందుబాటులో ఉండకపోవడం సమస్యను ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో మా బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్న ఆవేదన సైతం ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలోనే వాన సంకటంగా మారిన ప్రధాన రహదారి సమస్య కు శాశ్వత పరిష్కారాన్ని కోరుతున్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన దయానంద్

**సత్తుపల్లి, మహా:** లంకా డేవిడ్(లేటు),లక్ష్మి దంపతుల కుమారుడు పవర్ డే పత్రిక అధినేత రాజేష్, శ్వేత నూతన దంపతులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆశీర్వదించారు.ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ దివంగత లంకా డేవిడ్ పత్రికా రంగానికి చేసిన సేవలు గుర్తు చేశారు. స్వతంత్రంగా పత్రికను స్థాపించి సత్తుపల్లి ప్రాంతంలో జర్నలిస్టులకు గౌరవాన్ని పెంచే విధంగా పనిచేశారన్నారు. జర్నలిజంలో చాలామందికి విలువలను పెంచే విధంగాశిక్షణ ఇచ్చి శిష్యులను తయారు చేశారన్నారు. టెక్నాలజీ



అభివృద్ధి చెందని రోజుల్లో సొంత ప్రింటింగ్ ప్రెస్ ను ఏర్పాటు చేసుకుని పత్రికను నడిపారన్నారు.డేవిడ్ ముగ్గురు సంతానంలో కూతురు ఉన్నత కుటుంబానికి కోడలిగా,పెద్ద కుమారుడు విలువలు కలిగిన జర్నలిస్టుగా,చిన్న కుమారుడు న్యాయవ్యవస్థలో గర్వించదగ్గ జడ్జిగా తీర్చిదిద్దారని అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, దూదిపాల రాంబాబు, మల్లూరు దిలీప్, జర్నలిస్టులు బండారు ఉమామహేశ్వర రావు,బత్ర శ్రీనివాసరావు, పూరేటి శ్రీనివాసరావు,మారోజు అశోక్,ఈదుల రమేష్, ముదిగొండ్ల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలి

- రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి రవాణా చేయాలి
- 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తొలగించాలి
- కంపెనీ విస్తరణ ప్రణాళికలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలి
- పని సంస్కృతి మెరుగు పరిచేందుకు అందరూ కృషి చేయాలి
- ఏరియా జీఎంలకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశం





**భద్రాద్రి బ్యూరో, మహా:** సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ సూచించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్ కు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తు చేశారు. బొగ్గు బ్లాక్ల, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరం అన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమలరావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్ పాల్గొనగా అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కారేపల్లి, మహా:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాల్కై మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం రావోజీతండా వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పేరుపల్లికి చెందిన సిరికొండ కృష్ణ టీవీఎస్ మోపెడ్పై కారేపల్లి నుంచి పేరుపల్లికి వెళ్తున్నాడు. పేరుపల్లి నుండి కారేపల్లికి వస్తున్న కారు రావోజీతండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో టీవీఎస్పై ప్రయాణిస్తున్న సిరికొండ కృష్ణకు కాలు విరికి ఎముక విడిపోయి తీవ్రగాయాల్కైనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సాయిన్ని నవిత బాధితుడి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు సిరికొండ కృష్ణ మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ అమలు

**జూలూరుపాడు, అక్టోబర్ 01, (మహా):** రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని స్థానిక మండల అభివృద్ధి అధికారి తాళ్లూరి రవి తెలిపారు. బుధవారం ఆయన తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై రవితో కలిసి అభివృద్ధి కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. దానిలో భాగంగా గ్రామాలలో ఎలాంటి శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, లబ్ధిదారులకు ఆర్థిక సహాయం లాంటివి చెయ్యకూడదని తెలిపారు. అదే విధంగా ఎలాంటి ఎన్నికల ప్రచారం అయినా అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. వ్రాత పూర్వకంగా అనుమతి లేకుండా ప్రైవేట్ బిల్డింగ్స్ లో కూడా ఎలాంటి ఫ్లెక్సీలు, ప్రచార సామాగ్రి పెట్టకూడదన్నారు. ప్రచార సమయం ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు ఉంటుందని తెలిపారు. ర్యాలీలు, మీటింగ్ లకు ఉదయం 6 నుంచి రాత్రి 10 వరకు అనుమతి ఉంటుందని తెలిపారు. ఫాంప్లెట్స్ మీద ప్రచురణ కర్త పేరు, ప్రింటర్ అడ్రస్ కాపీల సంఖ్య తప్పనిసరిగా ఉండాలని, నామినేషన్ వేయడానికి లోపలకు ముగ్గురు ని మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల దూరంలో మాత్రమే పార్టీ ల హెల్ప్ బూత్ లు ఉండాలని తెలిపారు. ఈ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# స్థానిక ఎన్నికలకు సన్నద్ధమవ్వాలి:ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి, గుండాల మండల కేంద్రలలో బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి నాయకులు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని. మీ కృషి వల్లే పినపాక నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగురుతోందన్నారు. గతంలో ఎన్ని ఇబ్బందులు, కేసులు ఎదురైనా ధైర్యం, ఆత్మవిశ్వాసంతో పార్టీని నిలబెట్టినదే మీరని పార్టీ శ్రేణులకు గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి సమస్యలొచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు తెచ్చిపెడతాయన్నారు. వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జడ్పీటీసీలుగా పోటీ చేసే మీ అందరి కోసం నేను కృషి చేస్తానన్నారు. పార్టీకి నష్టం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. తాజాగా ప్రభుత్వం జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ స్థానాలపై కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేసిన ఎమ్మెల్యే, ఆళ్లపల్లిలో 12 సర్పంచులు, 5 ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలు, అలాగే గుండాలలో 11 సర్పంచులు, 5 ఎంపీటీసీ స్థానాలు పోటీకి రానున్నాయని, అందరూ ఒకే కుటుంబంగా కలిసి పని చేసి అభ్యర్థులను గెలిపించి మన ప్రాంత సత్తా చూపాలని పిలుపునిచ్చారు. ఆళ్లపల్లి, గుండాల మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఈ సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దిశానిర్దేశంలో కష్టపడి పనిచేసి మండల అభివృద్ధి కోసం, స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. సమావేశంలో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాయం రామ నరసయ్య, గుండాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోడెం ముఖ్యమాచారి, యువసేన కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, వాసం శ్రీకాంత్, పడిగ సమ్మయ్య, చాట్ల పద్మ, మండల ప్రధాన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అన్న ప్రసాద వితరణ

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలో రామాలయం సెంటర్ నందు తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంప్రదాయ పండుగ విజయ దశమి, సందర్భంగా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అమ్మవారి విగ్రహం వద్ద బుధవారం, భక్తులకు అన్నప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌడవరపు రమేష్, కొత్తూరి కిషోర్,చౌడవరపు కిరణ్ కుమార్ (బాజీ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాలలో అన్నదానం ఎంతో పవిత్రమైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంద వెంకటేష్, వీపూరి విజయ్,బుర్ర వెంకటేష్, మక్కపల్లి వినయ్,మధు, శ్రావణ్, విజయ్ పాల్ రెడ్డి, రామకృష్ణ,తంగెళ్ల నాగరాజు,సన్నీ ,సాగర్, ప్రవీణ్ ఉన్నారు.అర్చకులు దేవులపల్లి శేషగిరి శర్మ,బేలిగిని ప్రదీప్ కుమార్, శరత్ కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగ మహిళా శక్తికి ప్రతీక అని, పర్యావరణానికి మేలు చేసే పూలతో చేసే ఈ వేడుక ప్రకృతిని కాపాడే ప్రాముఖ్యతను తెలుపుతుందన్నారు. రాష్ట్ర ఆడబిడ్డల ఆరాధ్యదేవత అయిన గౌరి దేవిని పూలతో అలంకరించిన బతుకమ్మతో మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ,నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుందని, మన సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని,బతుకమ్మను వెయ్యేళ్లుగా తెలంగాణలో జరుపుకుంటున్నారని ఇది తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా నిలిచిందనీ, బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ అని ప్రకృతి ప్రసాదించిన వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి, మహిళలు సమూహంగా పాటలు పాడుతూ ఆడిపాడడం ద్వారా ఐక్యతను, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తుందని అన్నారు.ప్రతిరోజూ అందరు కలిసి బతుకమ్మను ఆడుతూ పాటలు పాడి పండుగను ఆనందంగా జరుపుకున్నారనీ తెలిపారు.







# మణుగూరు ఓసి విస్తరణలో... మళ్లీ గ్రామసభ తప్పనిసరి?

## సింగరేణి విస్తరణ పనులపై కొత్త సందిగ్ధం..

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో సింగరేణి విస్తరణ పనులపై మరోసారి వివాదం చెలరేగింది. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పరిధిలోని మణుగూరు ఉపరితల గని విస్తరణకు గాను దాదాపు 850 ఎకరాల భూమి సేకరణ జరుగుతుండగా, ఇప్పటికే గ్రామసభలు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఇటీవల కొందరు స్థానికులు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించి అభ్యంతరాలు తెలపడంతో పరిస్థితి కొత్త మలుపు తిరిగిందనే సమాచారం ప్రచారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కమిషన్ మళ్లీ గ్రామసభ నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిందన్న సమాచారం సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతోంది. దీంతో మణుగూరు ఏరియాలో గందరగోళ వాతావరణం నెలకొంది. భూసేకరణ కోసం సింగరేణి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం వరకు వినిపించేలా హంగు ఆర్భాటాలతో గ్రామసభలు నిర్వహించిన విషయం స్థానికులకు గుర్తుంది. ఈ క్రమంలో మళ్లీ గ్రామసభ నిర్వహించాలన్న ఆదేశాలు నిజమా? కాదా? అనే అనుమానాలు ప్రజల్లో మొదలయ్యాయి. ఈ విషయంపై స్పష్టత కోసం మహా డైలీ న్యూస్ స్థానిక రెవెన్యూ సిబ్బందిని ఫోన్‌లో సంప్రదించగా, వారు స్పందించకపో వడంతో సందిగ్ధం మరింత పెరిగింది. ప్రస్తుతం అధికారిక ప్రకటన వెలువడకపోవడంతో ప్రజలు వేచి చూడాల్సిందేనన్న పరిస్థితి నెలకొంది.

# దుర్గామాత మండపాలవద్ద అన్నదానాలు

కారేపల్లి, మహా : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారేపల్లి మండలంలోని దుర్గా మాత మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పేరుపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, లింగం బంజార గ్రామాలలోని మండపాల వద్ద అన్నదానాలకు జరిగాయి. పేరుపల్లిలో జరిగిన అన్నదానాన్ని కారేపల్లి ఎస్సై సాయిన్ని నవిత, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావులు ప్రారంభించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిని అన్నదానాన్ని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లు ప్రారంభించారు. అన్నదానానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దలు పుట్ట నాగేశ్వరరావు, దామళ్ల రామారావు, బోళ్ల రమేష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, సురభి నర్సింహరావు, చెన్నశెట్టి నాగయ్య, పుచ్చకాయ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# ఓబి కంపెనీ మేనేజర్ లైంగిక వేధింపులు

## కేసు నమోదు చేసిన పోలీసులు
## మణుగూరు ఓబీ కంపెనీలో కలకలం

**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో లైంగిక వేధింపుల ఘటన వెలుగుచూసింది. సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసి గనిలో ఆఫ్‌లోడింగ్ పనులు నిర్వహిస్తున్న గౌరవ్ ఓబీ కంపెనీ మేనేజర్, తన ఆఫీసులో పనిచేస్తున్న మహిళను గత కొంతకాలంగా వేధిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. వేధింపులు తాళలేని ఆ మహిళ తన బంధువులకు విషయం వెల్లడించగా, కోపోద్రిక్తులైన వారు సంబంధిత మేనేజర్‌పై మంగళవారం భౌతిక దాడి చేసినట్లుగా సోషల్ మీడియాలో పోస్టింగులు చక్కర్లు కొట్టాయి. అనంతరం బాధిత మహిళ కుటుంబ సభ్యులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు మేనేజర్‌పై లైంగిక వేధింపుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో కంపెనీ సిబ్బంది, స్థానిక కార్మికుల్లో కలకలం రేగింది.



# స్థానిక సంస్థలలో సీపీఐ అన్ని సీట్లలో పోటీ

## సిపిఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి

**మణుగూరు, మహా:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండల పరిధిలోని అన్ని ఎంపీటీసీ, పంచాయతీ వార్డులు, సర్పంచ్ స్థానాలలో సీపీఐ అభ్యర్థులను పోటీలో నిలబెడతామని రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఎంపీటీసీ, జడ్పీటీసీతో సహా స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధమవుతుందన్నారు. దీనికి పార్టీ శ్రేణులు ఇప్పటినుంచి సిద్ధంగా ఉండాలన్నారు. పొత్తులు ఉన్నా లేకున్నా సీపీఐ పోటీలో నిలుస్తుందని, గతంలోనూ సీపీఐ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన విషయాలను గుర్తు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ ప్రారంభం నుంచి పోరాటం చేస్తూనే ఉందని, ప్రజలు మళ్లీ సీపీఐని గెలిపించి బలపరచాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం ఎప్పుడూ చివరి వరకు పోరాడే సీపీఐను బలోపేతం చేయడానికి పార్టీ శ్రేణులు ముందుండాలన్నారు. స్థానిక సంస్థలలోనూ ప్రజలతో ఉండే పార్టీ సీపీఐ మాత్రమేనని అన్నారు. సమావేశంలో సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై.రాంగోపాల్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబరావు, సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు రాయల భిక్షం, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, మహిళ సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల, కొడిమల సుజాత, పట్టణ సహాయ కార్యదర్శులు తోట రమేష్, చింతల దశరథం, మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, పాయం కామరాజు, మాజీ ఎంపీటీసీ పాయం లక్ష్మయ్య, నోముల రవి, జగ్గు వీరన్న, పాయం శీను, వజ్జా వెంకటేశ్వర్లు, పులిగల రమేష్, అదెర్ల రాములు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి సీను, కన్నెబోయిన ప్రసాద్, రంజిత్, లక్ష్మారెడ్డి, చి.ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటా



**మణుగూరు, మహా :** మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యస్.సి. సెల్ రాష్ట్ర కన్వీనర్గా నియమితులైన గద్దల రమేష్ను స్థానిక ఎస్సీ సెల్ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం రాష్ట్ర కన్వీనర్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్ కు స్థానిక నేతలు ఘన స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా రమేష్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని హనుమాన్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమానికి మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే రాష్ట్రస్థాయి పదవిని దక్కించుకోవడం గర్వకారణమని, రాబోయే రోజుల్లో గద్దల రమేష్ ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీత గద్దల రమేష్ మాట్లాడుతూ ఈ పదవిని కల్పించిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం రుణపడి ఉంటానని. పార్టీకి సైనికుడిగా పనిచేస్తానన్నారు. ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే తన నియామకానికి కృషి చేసిన యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోదుగు జోగారావు, దండోరా శ్రీను, దీపంగి వెంటరమణ, తోకల శ్రీను, శానాగారపు కుమారస్వామి, సుకనపల్లి నాగరాజు, మంద కోటి, ఇడుమూరు అశోక్, వేణు, కృష్ణ, నరసింహారావు, కాజీపేట కృష్ణ, తిరుపతి, వెంటేశ్వర్లు, నవీన్, రోహిత్, నరసయ్య, సుభాష్, చీని, వెంకట్, మధు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ జాతరకు ట్రాఫిక్ మళ్లింపు



**కారేపల్లి, మహా:** దసరా సందర్భంగా ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయం వద్ద పెద్ద ఎత్తున జరిగే జాతర కు వెళ్ళే వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ట్రాఫిక్ను మళ్లిస్తున్నట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మరా ఇల్లందు వెళ్లే సాదారణ ప్రజల వాహనాలు కారేపల్లి క్రాస్ రోడ్, గాంధీనగర్, సీతారాంపురం మీదుగా వెళ్ళాలని, ఇల్లందు్ల ఖమ్మం వెళ్ళు ప్రయాణికులు లలితాపురం, గాంధీనగర్, కారేపల్లి క్రాస్, కామేపల్లి మీదుగా ఖమ్మం వెళ్లాలని సూచించారు. కారేపల్లి, ఇల్లందు నుంచి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలన్నారు. గాదెపాడు, గాంధీనగర్, సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఆటోల పార్కింగ్ కోసం పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పార్కింగ్ ను కేటాయించడం జరిగింది. ఉసిరికాయలపల్లి ప్రవేశద్వారం వద్ద ద్విచక్రవాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించబడిరదన్నారు. భక్తులు పార్కింగ్ ప్రాంతం నుంచి తిరుగు ప్రయాణంలో పోలంపల్లి(దుబ్బాతండా) మట్టి రోడ్డు మీదిగా ఇల్లందు చుట్టుప్రక్కల గ్రామాలకు, పోలంపల్లి మీదుగా భాగ్యనగర్ తండా, పేరుపల్లి, గుంపెల్లగూడెం, మాదారం, గార్ల తదితర గ్రామాలకు చేరుకోవచ్చాన్నారు. జాతరకు వచ్చు భక్తులు తమ వాహనాలను నిర్ధేశించి పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ1000 జరిమాన విధించటం జరుగుతుందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకారించాలని కోరారు

# వాసవి క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో సత్కారం




**కొత్తగూడెం టౌన్, మహా:** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం క్లబ్ పూర్వ అధ్యక్షులు వందనపు సూర్యప్రకాశరావు, శీమకుర్తి రాజ మనోహర్, గుబ్బ శ్యామ్ గోపాల్, రేపాక రాజ మనోహర్ లకు ఆర్యవైశ్య అన్నదాన సత్రం నందు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శీమకుర్తి నాగరాజు తరుణ్, కార్యదర్శి తేలుకుంట్ల రాజశేఖర్, కోశాధికారి వేమిశెట్టి శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు చారుగుండ్ల వెంకటనాగేశ్వరరావు, చారుగుండ్ల రమేష్, వందనపు రామారావు, వందనపు ఓంకార్నాథ్, చంద్రుగొండ ప్రెసిడెంట్ పద్మనాభుని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ

**కారేపల్లి, మహా:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో బతుకమ్మ సంబురాలలో పాల్గన్నారు. అనంతరం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలతో దేవాదాయశాఖ ఆధికారులతో జాతరపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కలసాకారం చేసిన ఘనత సీఎం రేవంత్రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా జరుగుతుండటంతో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాయోగ పనుల్కైన రహదారులను బీటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. దసరాతో ప్రజల కుటుంబాలలో అనందాలు వెరవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉసిరికాయలపల్లిలో బతుకమ్మ సంబురాలలో పాల్గన్ని మహిళలతో ఆడిపాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు, బానోత్ రమేష్, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

